

4లో.

వైద్య శాఖలో నియామకాల జోరు

RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...

WANTED రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 292 సోమవారం 18 నవంబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts



## హైపర్ సోనిక్ పరీక్ష సక్సెస్

### చరిత్రాత్మక ఘట్టం : రాజ్‌నాథ్ సింగ్

2లో.

# అమల్లోకి కొత్త ఈవీ పాలసీ





## ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫ్రీ

- నేటి నుంచి రాష్ట్రంలో అమల్లోకి ఈవీ కొత్త పాలసీ
- 2026 డిసెంబర్ 31వరకు అమలు
- కంపెనీల చొరవతో ఛార్జింగ్ స్టేషన్లు
- హైదరాబాద్‌లోత్వరలో రోడ్లపైకి 3వేల ఎలక్ట్రిక్ బస్సులు
- కాలుష్యంలో హైదరాబాద్‌మరో ఢిల్లీ కావొద్దనే ఈ నిర్ణయాలు
- కొత్త ఈవీ పాలసీ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పొన్నం

హైదరాబాద్ నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త): రాష్ట్రంలో ఈ నెల 18 సోమవారం నుంచి నూతన ఎలక్ట్రిక్ వె హికిల్స్ (ఈవి) పాలసీ అమలులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆదివారం ఏర్పాటు చేసి న మీడియా సమావేశంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ కొత్త పాలసీ వివరాలు ప్ర కటించారు. రాష్ట్రంలో ఇకపై కొనుగోలు చేసే అ న్ని ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీజు నుంచి మినహాయింపు ఇవ్వనున్నట్టు మంత్రి తెలిపా రు. జీవో 41 ద్వారా తీసుకువచ్చిన ఈ కొత్త పా లసీ 2026, డిసెంబర్ 31 వరకు అమలులో ఉంటుందన్నారు. ఎలక్ట్రిక్ టూ వీలర్స్, ఆటో, ట్రాన్స్‌పోర్టు బస్సులకు వందశాతం రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు ఉంటుందని, దీనిద్వారా వినియోగదారులకు ఏడాదికి రూ.లక్ష వరకు ఆదా అవుతుందని అన్నారు.

మిగతా 2లో.



2లో.

## గురుకులాల్లో మృత్యుఘోష

### 11 నెలల్లో 42 మంది మృతి

### మొద్దునిద్ర వీడని సర్కార్ : మాజీ మంత్రి హరీశ్‌రావు

## ర్యాగింగ్‌ను ఉపేక్షించొద్దు



- ఖమ్మంలో మెడికోకు గుండు కొట్టించడంపై మంత్రి దామోదర ఆగ్రహం
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశం
- కళాశాలలో ఏసీపీ విచారణ..

ఖమ్మం / హైదరాబాద్ నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త): ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థిని ర్యాగింగ్ చేసి గుండు కొట్టించిన ఘటనపై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఉన్నతాధికారులతో ఆదివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. విచారణ జరిపి, తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ర్యాగింగ్ వల్ల జరిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, అన్ని కళాశాలల్లో ఈ మేరకు కార్యక్రమాలు నిర్వహించాలని, పోలీస్ శాఖ సహకారం తీసుకోవాలని పేర్కొన్నారు.

మిగతా 2లో.

# కెటిఆర్‌ను కాపాడేందుకే బిజెపి మూసీ డ్రామా

- బిఆర్ఎస్ గ్రాఫ్ పడిపోయినప్పుడల్లా కిషన్‌రెడ్డి బయటకు వస్తారు
- ఒక్క రోజు నిద్రతో సాధించిందేంటి?
- పిసిసి చీఫ్ మహేశ్‌గౌడ్ ధ్వజం




హైదరాబాద్ నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త): భవిష్య త్ తరాల కోసమే మూసీ పునరుజ్జీవానికి శ్రీకారం చుట్టామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. సీఎం తీ సుకున్న నిర్ణయాన్ని సమర్థించాలని కోరా రు. ఆదివారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మా ట్లాడారు. తమది బుల్డోజర్ ప్రభుత్వం కా దని, ఆ తరహా ప్రభుత్వం యూపీలో ఉం దని అన్నారు. మోడీ ఆదేశిస్తే యోగీ పా టిస్తారని వ్యాఖ్యానించారు. లగచర్ల ఘటనలో కేటీఆర్ తప్పు బహిర్గతమైందన్నా రు. కేటీఆర్‌ను కాపాడడానికే మూసీపై బిజేపీ, బిఆర్ఎస్ డ్రామాలాడుతున్నాయన్నాయని ధ్వజమెత్తారు. ప్రజల్లో వ్యతిరేకత బిఆర్ఎస్ నేతలు సృష్టించిన కట్టుకథ అని, అద్భుతంగా పరిపాలన చేస్తున్న ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఒక్క రోజు నిద్రతో ఏం తెలుసుకున్నారో బీజేపీ నేతలు చెప్పాలని, ఎవరు అడ్డుపడినా మూసీ పునరుజ్జీవం ఆగదని స్పష్టం చేశారు.

మిగతా 2లో.



## పేదల ఇళ్లను కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా?

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం

### మూసీ పరీవాహకంలో ముగిసిన భాజపా నేతల బస్తీ నిద్ర

హైదరాబాద్ నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త): మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజాపాలన సాగిస్తామని చెప్పిన రేవంత్.. ప్రస్తుతం పేదల ఇళ్లను కూల్చే కార్యక్రమానికి పూనుకున్నారని విమర్శించారు. మిగతాది 2లో...

# సబర్మతికి చప్పట్లు.. మూసీకి తిట్లా?

## మూసీ పునరుజ్జీవాన్ని అడ్డుకునేందుకు కిషన్‌రెడ్డి యత్నం: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- భాజపా నేతలు ఏం చేసినా కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని స్పష్టీకరణ
- విద్రోహ నేతలను ఓడించాలని మహారాష్ట్ర ప్రజలకు పిలుపు
- భోకర్ సభలో రేవంత్‌రెడ్డి. వేదికపై మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2లో.



## ప్రధాని మోడీకి నైజీరియా అత్యున్నత పురస్కారం

నైజీరియా అత్యున్నత పౌరపురస్కారం ది ఆర్డర్ ఆఫ్‌ది నైజర్ గ్రాండ్ కమాండర్



నైజీరియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి భారతదేశం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. రక్షణ, ఇంధన, వ్యాపార వంటి పలు కీలక రంగాలల్లో ఈ సాయం విస్తరించుకుంటుందని తెలిపారు. నైజీరియా పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీ ఆదివారం ఆ దేశ అధ్యక్షులు బోలా అహ్మద్ టినుబూతో సమావేశం అయ్యారు. వీరి భేటీ ఇక్కడి టీవీలలో ప్రత్యక్ష ప్రసారం అయింది. ముందుగా మోడీనే పలు విషయాలను ప్రస్తావించారుమిగతాది 2లో...

# గురుకులాల్లో మృత్యుఘోష

### 11 నెలల్లో 42 మంది విద్యార్థుల మృతి

### మొద్దునిద్ర వీడని సర్కార్: మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్ నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త): గురుకులాల్లో విద్యార్థులు వరుసగా ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత టి.హరీశ్‌రావు ధ్వజమెత్తారు. 11 నెలల కాంగ్రెస్ పాలనలో 42 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, ఇవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని ఒక ప్రకటనలో ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా బీసీ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం మరో విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం కలచివేసిందని అన్నారు.ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థులు అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోతుంటే, వారిని కాపాడాల్సిన ప్రభు త్వం చోద్యం చూడడం శోచనీయమని విమర్శించా రు. వాంకిడిలోని గురుకుల పాఠశాల విద్యార్థిని గత 17 రోజులుగా నిమ్స్‌లో వెంటిలేటర్‌పై కొట్టుమిట్టాడుతున్నదని, బాసరలో ట్రిపుల్ ఐటీ విద్యార్థిని బలవన్మరణానికి కారణం ఎవర ని ప్రశ్నించారు. గత 11 నెల ల్లో సగటున నెలకు ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.బీఆర్ఎస్ పాలనలో దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిన గురుకులాలు, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోజురోజుకు దిగజారిపోతున్నా యని అన్నారు. విద్యార్థుల మరణాలకు ప్రభుత్వం బాధ్యత వహించి, మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురుకులాలు నరకకూపాలుగా మారాయని ధ్వజమెత్తారు.విద్యాశాఖతోపాటు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ, మైనార్టీ శాఖల నిర్వహణలో ముఖ్యమంత్రి నిర్లక్ష్యం అభం శుభం తెలియని విద్యార్థుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు. గురుకులాల భోజనంలో నాణ్యత లేకుంటే జైలుకే అని బాలల దినోత్సవం నాడు సీఎం ప్రగల్బాలు పలకడం తప్ప, ఎలాంటి కార్యాచరణ చేపట్టలేదని విమర్శించారు.

# ర్యాగింగ్‌ను ఉపేక్షించొద్దు

(మొదటి పేజి తరువాయి)
ర్యాగింగ్ ప్రభావం విద్యార్థులపై పడకుండా చూడాలన్నారు. జూనియర్లతో సీనియర్ విద్యార్థులు స్నేహంగా ఉండాలని, ర్యాగింగ్ పేరిట భయాందోళనలకు గురి చేయొద్దని హితువు పలికారు. కాగా, ఖమ్మం మెడికల్ కళాశాల హాస్టల్‌లో ఉంటూ ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థికి ఈ నెల 12న యాంటీ ర్యాగింగ్ మెడికల్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రెహ్మాన్ గుండు గీయించాడు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ అంశాన్ని 'ఆంధ్రజ్యోతి' ఆదివారం ప్రచురించింది. దీంతో మంత్రి దామోదర స్పందించారు. కాగా, బాధిత విద్యార్థి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ తెలిపారు. ర్యాగింగ్ నిరోధానికి సంబంధించిన సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావును సీపీ వివరాలు అడిగినట్లు, తక్షణమే ఫిర్యాదు చేయాలని కోరారని తెలిసింది. మరోవైపు ఏసీపీ రమణ మూర్తి, ఖమ్మం వన్‌టౌన్ పోలీసులు ప్రాథమిక విచారణ నిర్వహించారు. రాష్ట్ర వైద్య విద్య ఉన్నతాధికారులు కూడా తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్లు సమాచారం. ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు పూర్తి నివేదిక అందించాలని ఆదేశించారు. మరోవైపు వైద్య కళాశాల పురుషుల వసతిగృహం ఎదుట ఆదివారం ఏఐఎసఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

# కెటిఆర్‌ను కాపాడేందుకే బిజెపి మూసీ డ్రామా

(మొదటి పేజి తరువాయి)
మూసీ పునరుజ్జీవంలో ఇళ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇస్తామని, సబర్మతిపై లేని అభ్యంతరం మూసీపై ఎందుకు? మార్పుకోసమే ప్రజలు అధికారం ఇచ్చారు. ఆ మార్పును చూపించబోతున్నామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో మరో మాట లేదని, మూసీ పునరుజ్జీవంలో నష్టపోయిన వారిని ఆదుకుంటామన్నారు. బిజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని, ఒకరికొకరు సాయం చేసుకుంటున్నారన్నారు. కేటీఆర్‌పై వస్తున్న ఆరోపణలను పక్కదారి పట్టించడానికే బీజేపీ మూసీ నిద్ర నాటకమాడిందని, మూసీ పునరుజ్జీవానికి సలహాలు, సూచనలు ఇస్తే తీసుకుంటామరని, బీఆర్ఎస్ మాదిరిగా తమది నియంతృత్వ ప్రభుత్వం కాదన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ మహా నగరాల సరసన చేర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర విజన్ ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పై తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తమది బుల్డోజర్ పాలన కాదన్నారు. యూపీలో కొనసాగుతున్న యోగి ఆదిత్యనాథ్ పాలనే బుల్డోజర్ పాలన అని అని ఆరోపించారు. నిజాం కాలంలో మూసీ బోర్డు కూడా ఉండేదని గుర్తుచేశారు. లగచర్ల దాడిలో కేటీఆర్ ఉన్నాడని స్పష్టమైందని, కాబట్టే డైవర్ట్ చెయ్యడానికి కిషన్ రెడ్డి బస చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తాము అక్కడ రియల్ ఎస్టేట్ చేస్తే నువ్వు ప్లాట్ కొనుక్కుంటావా కిషన్ రెడ్డి అని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ బస కార్యక్రమం మొత్తం డ్రామా అని విమర్శించారు. మూసీ ప్రాజెక్టు ఆపేందుకే బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. కిషన్ రెడ్డి ఫోకస్ మొత్తం ఫొటో షూట్ మీదే ఉందని ఎద్దేవా చేశారు. బస చేసే ముందు ఆ ప్రాంతంలో దోమల మందు, ఈగల మందు కొట్టారంటేనే తెలుస్తుందని, అక్కడ పరిస్థితి ఎలా ఉందో అని అన్నారు. మూడు నెలలు అక్కడ ఉంటే ప్రజల అవస్థలు తెలుస్తాయని చెప్పారు. మూసీ పక్కన మూడు నెలల బస చేయండి అని మా సీఎం రేవంత్ రెడ్డి సవాల్ చేశారని గుర్తు చేశారు..ద

# ప్రధాని మోడీకి నైజీరియా అత్యున్నత పురస్కారం

(మొదటి పేజి తరువాయి) ప్రపంచానికి ఇప్పుడు ఉగ్రవాదం, వేర్పాటువాదం, పైరసీ, డ్రగ్స్ వంటివి కీలక సవాళ్లు అయ్యాయి. వీటిని రెండు దేశాలు కలిసి సమర్థవంతంగా కట్టుదిట్టంగా తిప్పికొట్టాల్సి ఉందని మోడీ పిలుపు నిచ్చారు. ఆదివారం తెల్లవారుజామున మోడీ ఇక్కడికి వచ్చారు. 17 సంవత్సరాల తరువాత భారత ప్రధాని ఒక్కరు ఈ దేశ పర్యటనకు రావడం ఇదే తొలిసారి అయింది. ఇప్పుడు నైజీరియా నాయకుడితో తాను జరిపిన చర్చలు పలవంతం అవుతాయని ఆశిస్తున్నట్లు ,ఉభయ దేశాల సంబంధాల్లో ఇది నూతన అధ్యాయానికి దారితీస్తుందని భావిస్తున్నట్లు మోడీ పేర్కొన్నారు. ఇక నైజీరియాలోని దాదాపు 60వేల మందితో భారతీయ సంతతి వారు ఇరుదేశాల నడుమ పటిష్ట బంధం దిశలో ప్రధాన బృందం మాదిరిగా వ్యవహరిస్తున్నారని కితాబు ఇచ్చారు. భారతీయ సంతతి వారు ఏ దేశంలో ఉన్నా భారత్‌కు గర్వకారణం అవుతున్నారనే విషయం మరోసారి తాను గుర్తించానని చెప్పారు. ఇక్కడి భారతీయుల సంక్షేమానికి అధ్యక్షులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం అభినందనీయం అన్నారు. గత నెలలో నైజీరియాలో వరదలకు దెబ్బతిన్న ప్రజలకు ఉపయోగపడేలా భారతదేశం 20 టన్నుల సహాయక సామాగ్రిని పంపిస్తుందని తెలిపారు. ప్రతినిధుల బృందాల సమావేశానికి ముందు మోడీ స్థానిక అధ్యక్ష భవనంలో టినూబుతో ముఖాముఖి సమావేశం అయ్యారు. మోడీ పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య పలు ఒప్పందాలపై సంతకాలు జరుగుతాయి.

# పేదల ఇళ్లను కూల్చడమేఇందిరమ్మ రాజ్యమా?

(మొదటి పేజి తరువాయి)
వాటిని కూల్చకుండా మూసీ సుందరీకరణ పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో సీఎం పాదయాత్ర చేయాలని, తాను కూడా చేస్తానని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. 'మూసీ ప్రక్షాళన చేయండి.. కానీ పేదల ఇళ్లు కూలగొట్టకండి' అనే నినాదంతో నది పరీవాహక ప్రాంతంలో భాజపా చేపట్టిన బస్తీ నిద్ర ఆదివారం ముగిసింది. శనివారం సాయంత్రం 4 గంటల నుంచి చేపట్టిన కార్యక్రమంలో భాగంగా భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సహా ముఖ్య నేతలు పాల్గొన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలో మొత్తం 20 చోట్ల శనివారం రాత్రి బాధితుల ఇళ్లలో నిద్రించిన నేతలు ఆదివారం ఉదయం మరోమారు ఆయా ప్రాంతాల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడి వారికి భరోసానిచ్చారు.తులసీరాంనగర్ లంకలో రాత్రి నిద్ర అనంతరం ఆదివారం ఉదయం కిషన్‌రెడ్డి అల్పాహారం చేశారు. అనంతరం భాజపా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతంరావు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తదితరులతో కలిసి మాట్లాడారు. మూసీ పరీవాహకంలోని ఇళ్లను కూలుస్తామంటూ రేవంత్‌రెడ్డి ప్రకటించిన తర్వాత.. 9 మంది మనోవేదన చెంది గుండెపోటుతో మృతి చెందారన్నారు. హైదరాబాద్‌లోని డ్రైనేజీ, శివార్లలోని పారిశ్రామిక కలుషిత జలాలు మూసీలో కలవకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కాలేరని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ 'ఆరు గ్యారంటీ'లను అమలు చేయకుండా, మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో అన్నింటినీ అమలు చేశామంటూ అబద్ధాలు చెబుతున్నారన్నారు.మూసీ జలాలను కొబ్బరి నీళ్లలా మారుస్తామంటూ ప్రకటించిన అప్పటి సీఎం కేసీఆర్.. ప్రస్తుతం ఫామ్‌హౌస్‌కు పరిమితమయ్యారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ట్యాంక్‌బండ్ చుట్టూ ఆకాశహర్మ్యాలు నిర్మిస్తామని చెప్పి గులాబీ గ్రాఫిక్స్‌ను చూపించారన్నారు. చైతన్యపురి డివిజన్ న్యూమారుతీనగర్ నార్త్ కాలనీలో ఎంపీ ఈటల రాజేందర్, రాజేంద్రనగర్ హైదర్‌షాకోటలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మూసారాంబాగ్ డివిజన్ వాంబే కాలనీలో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు ఎంపీ లక్ష్మణ్‌లు బస్తీ నిద్ర అనంతరం కాలనీల్లో స్థానికులతో మాట్లాడారు.

# సబర్మతికి చప్పట్లు.. మూసీకి తిట్లా?

హైదరాబాద్ నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త): గుజరాత్‌లో సబర్మతీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టులో భాగంగా 50 వేల మంది స్థానికులను తరలించారని, దానికి చప్పట్లు కొట్టి అభినందించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.. తెలంగాణలో మాత్రం మూసీ పునరుజ్జీవ కార్యక్రమంపై దుమ్మెత్తిపోస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఆయన గుజరాత్‌కు గులాముగా మారారని ధ్వజమెత్తారు. గంగా నది ప్రక్షాళన, సబర్మతీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టులు కిషన్‌రెడ్డికి గొప్పగా కనిపిస్తున్నాయని.. ఆయనే మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకునేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. భాజపా నేతలు ఏం చేసినా తాము మూసీ పునరుజ్జీవాన్ని పూర్తి చేసి తీరుతామని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గత రెండు రోజులుగా మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఆయన ఆదివారం సోలాపూర్, భోకర్, నయాగావ్, నాందేడ్‌లలో ఎన్నికల సభల్లో ప్రసంగించారు. సోలాపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో తాము చేపట్టిన కులగణనను పరిశీలించాలనుకుంటే ప్రధాని మోదీ రాష్ట్రానికి ఒక బృందాన్ని పంపించాలని సూచించారు. 2025లో దేశవ్యాప్తంగా చేపట్టే జనగణనలో కులగణనను చేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో తాము 50 వేల ఉద్యోగాలిచ్చామని తెలిపారు. మహాయుతి నేతలు చూస్తామంటే వారందర్నీ ఎల్బీ స్టేడియానికి పిలిపిస్తానని చెప్పారు. 50 వేల మందిలో ఒక్కరు తగ్గినా తాను క్షమాపణ చెబుతానని, 50 వేల మంది ఉంటే మహాయుతి నేతలు క్షమాపణలు చెప్పాలని సవాల్ చేశారు.ఛత్రపతి శివాజీ, అంబేడ్కర్ వంటి మహనీయులు పుట్టిన మహారాష్ట్రలో ఇప్పుడు మోసపూరిత నేతలను చూస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. "ఏక్‌నాథ్ శిందేని బాలాసాహెబ్ ఠాక్రే గతంలో మంత్రిని చేస్తే.. ఉద్ధవ్‌ను ఆయన దెబ్బతీశారు. శరద్ పవార్ తన కుమార్తెను కూడా కాదని.. అజిత్ పవార్‌ను మంత్రిని చేస్తే ఆయన్ని మోసగించారు. శిందే, అజిత్‌లు గుజరాత్ నేతలకు గులాములుగా మారారు. గాంధీ కుటుంబం అశోక్ చవాన్‌ను గతంలో సీఎంని చేసింది. ఆయన పార్టీని, కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేసి మోదీ పంచన చేరారు. మంత్రి పదవులిచ్చి ప్రోత్సహించిన పార్టీలను, నేతలను మోసగించి భాజపాలో చేరిన విద్రోహ నేతలను ఓడించాలి" అని మహారాష్ట్ర ప్రజలకు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ గెలిస్తే ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేస్తారా అని రేవంత్‌రెడ్డిని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా తెలంగాణలో ఇప్పటికే అమలు చేస్తున్నామని, మహారాష్ట్రలో ప్రజలు గెలిపిస్తే శాసనసభలో చర్చించి నిర్ణయిస్తారని చెప్పారు. ముంబయిలోని ధారావి ప్రాంతాన్ని అదానీకి దోచిపెట్టాలని ప్రధాని ప్రయత్నిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. దాన్ని మహారాష్ట్ర ప్రజలు తిప్పికొడతారన్నారు. రేవంత్ వెంట మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నారు. కాగా, వరుసగా రెండోరోజు ఆదివారం రేవంత్‌రెడ్డి వాహనాన్ని మహారాష్ట్ర పోలీసులు తనిఖీ చేశారు.

# అమల్లోకి కొత్త ఈవీ పాలసీ

(మొదటి పేజి తరువాయి)
ఢిల్లీ మాదిరిగా హైదరాబాద్ నగరం కాలుష్యం కాకూడదనే ఉ ద్దేశంతో ఈవీ పాలసీని ప్రవేశ పెడుతున్నామని వెల్లడించారు. ప్రస్తుతం హైదరాబాద్ లో ఉన్న మూడు వేల బస్సులు స్థానంలో ఎలక్ట్రిక్ బస్సు లు తేవాలని సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని, త్వరలోనే సిటీలో మొత్తం ఈవీ ఆర్టీ సీ బస్సులు నడుస్తాయని మంత్రి పొన్నం తెలిపారు.

రేపటి నుండి ఈ జీవో ద్వారా ఎలక్ట్రిక్ వాహనాల పాలసీ అమలులోకి వస్తుంది. తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాలకు పరిమితి లేదని, కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్ మార్చాలని ప్రణాళికలు రూపొందిస్తున్నామని వివరించారు. కాలుష్యం గురించి మంత్రి వివరిస్తూ హైదరాబాద్‌లో 83, పఠాన్‌చెరులో 72 కాలుష్యం ఉందని అన్నారు. కాలుష్యాన్ని తగ్గించాలంటే ఈవిపై పూర్తి స్థాయి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. త్వరలోనే హైదరాబాద్ నగరంలో మొత్తం ఆర్టీసీ బస్సులు నడుస్తాయని, అయితే ఇంకా కొంత మౌలిక సదుపాయాలు రావాల్సి ఉందని చెప్పారు. ఇప్పటి వరకు పరిమితి సంఖ్యలోనే ఎలక్ట్రిక్ వాహనాల వాడుతున్నారని తెలిపారు. హైదరాబాద్ జీహెచ్ఎంసీ మాత్రమే కాకుండా తెలంగాణ మొత్తం ఈవి పాలసీ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. భవిష్యత్ తరాలకు కాలుష్యం నుండి నివారించేందుకు ఈ చర్యలు దోహదపడతాయని తెలిపారు. 15 సంవత్సరాల దాటిన వాహనాలను ధ్వంసం చేయాలని విధానపరమైన నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందుకు అవసరమైన ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్లు తెస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అనుమతి తీసుకొని క్షేత్ర స్థాయిలో నాలుగు రాష్ట్రాలు తిరిగి ఉత్తమ ఈవి విధానాన్ని తీసుకువచ్చామని చెప్పారు.

ఏటా లక్షా 50 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి దేశంలో ప్రతి ఏటా లక్షా 50 వేల మంది రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్నారని, తెలంగాణలో రోజుకు 20 మంది చనిపోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రవాణా శాఖకు కొత్త లోగో వస్తుందని, కొత్త వాహనాలు కూడా వస్తున్నాయని మంత్రి చెప్పారు. సోమవారం నుండి ఎలక్రిక్ వాహనాలు అపరిమితంగా కొనుగోలు చేయవచ్చునని తెలిపారు. ఈవిలకు అనుగుణంగా చార్జింగ్ స్టేషన్లు ఉంటాయని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీలు చొరవ తీసుకొని చార్జింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈవి వాహనాలకు గతంలో 5 వేల వాహనాలకు టాక్స్ మినహాయింపు ఇచ్చారని, అంతకు మించి ఇవ్వలేదని తెలిపారు.

అయితే ఇప్పటి వరకు లక్షా 70 వేల ఎలక్ట్రిక్ వాహనాలు రిజిస్ట్రేషన్ అయ్యాయని తెలిపారు. ఇప్పటి వరకు రోజుకు ప్రతి వంద వాహనాలలో 5 ఎలక్ట్రిక్ వాహనాల వస్తున్నాయని చెప్పారు. రానున్న పది రోజుల్లో రవాణా శాఖ, జీహెచ్ఎంసీ హెచ్ఎండిఏ, హైదరాబాద్ పోలీస్‌లతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని మంత్రి చెప్పారు. రవాణాశాఖలో పదోన్నతుల గురించి వివరిస్తూ పదోన్నతులకు వ్యతిరేకం కాదని, అన్నింటిని క్లియర్ చేస్తామని అన్నారు. ఇప్పటికే రవాణా శాఖలో 58 కానిస్టేబుల్ నియామకం, ఎఎంవిఐల నియామకాలు జరిగాయని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల్లో ఎక్కడో ఒకటి ప్రమాదం జరిగితే ప్రజల మధ్య అపోహ సృష్టించవద్దని మంత్రి హితవు పలికారు.

# హైపర్ సోనిక్ పరీక్ష సక్సెస్

న్యూఢిల్లీ:హైదరాబాద్ నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త):

భారత సైనిక దళాల్లో మరో కీలక అస్త్రం చేరింది. ఒడిశా తీరంలోని ఏపీజే అబ్దుల్ కలాం దీవిలో దీర్ఘశ్రేణి హైపర్‌సోనిక్ క్షిపణిని విజయంతంగా పరీక్షించారు.గగనతల రక్షణ వ్యవస్థలకు చిక్కకుండా అత్యధిక వేగంతో దూసుకెళ్లి, శత్రువుల స్థావరాలను ధ్వంసం చేయడం ఈ క్షిపణి ప్రత్యేకత. ప్రపంచవ్యాప్తంగా ఈ తరహా మిస్సైల్ కలిగి ఉన్న అతికొద్ది దేశాల జాబితాలో భారత్ చేరింది.

ఈ పరీక్షను చరిత్రాత్మక ఘట్టంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. క్రిటికల్, అడ్వాన్స్‌డ్ మిలటరీ టెక్నాలజీ కలిగిన దేశాల సరసన చేరామంటూ హర్షం వ్యక్తంచేశారు. అత్యాధునిక ఆయుధాలు సమకూర్చుకునే విషయంలో కీలక మైలురాయిని అధిగమించామని పేర్కొంటూ ఆయన 'ఎక్స్'లో పోస్టుచేశారు. అద్భుతమైన ఘనత సాధించామని ఉద్ఘాటించారు. డీఆర్‌డీఓతోపాటు సైనిక దళాలకు ఆయన అభినందనలు తెలియజేశారు.



ప్రత్యేకతలేమిటి?

- దీర్ఘశ్రేణి హైపర్‌సోనిక్ క్షిపణిని హైదరాబాద్‌లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మిస్సైల్ కాంప్లెక్స్‌లో దేశీయ పరిజ్ఞానంతో అభివృద్ధి చేశారు. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఓ)తోపాటు పలు ప్రభుత్వం, ప్రైవేట్ రంగ సంస్థలు సహకారం అందించాయి. ఇది వివిధ రకాల పేలోడ్స్‌ను 1,500 కిలోమీటర్లకు పైగా దూరానికి మోసుకెళ్లగలదు. ప్రయాణం మధ్యలో దిశను మార్చుకోగలదు.
- సాధారణంగా హైపర్‌సానిక్ మిస్సైల్స్ పేలుడు పదార్థాలు లేదా అణు వార్‌హెడ్లను మోసుకెళ్తాయి. ధ్వని వేగం కంటే ఐదు రెట్లు అధిక వేగంతో దూసుకెళ్తాయి. అంటే గంటకు 1,220 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి.
- కొన్ని అడ్వాన్స్‌డ్ హైపర్‌సోనిక్ మిస్సైల్స్ ధ్వని వేగం కంటే 15 రెట్లు వేగంతో ప్రయాణిస్తాయి.
- ప్రస్తుతం రష్యా, చైనా దేశాలు హైపర్‌సోనిక్ క్షిపణుల అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయి. ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రేలియా, జపాన్, ఇరాన్, ఇజ్రా యెల్ తదితర దేశాలు సైతం ఈ తరహా క్షిప ణుల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాయి.
- చెనా సరిహద్దుల్లో తరచూ ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో అత్యాధునిక సైనిక శక్తిని బలోపేతం చేసుకోవాలని ఇండియా నిర్ణయించుకుంది. ఇందులో భాగంగా మొట్టమొదటి దీర్ఘశ్రేణి హైపర్‌సోనిక్ క్షిపణిని పరీక్షించింది.
- తదుపరి తరం ఆయుధ వ్యవస్థలు, డ్రోన్లు, కృత్రిమ మేధ(ఏఐ)తో పని చేసే ఆయుధాలు, పరికరాల అభివృద్ధికి భారత్ ప్రాధాన్యం ఇస్తోంది.
- పృథ్వీ, ఆకాశ్, అగ్ని తదితర క్షిపణులను డీఆర్‌డీఓ గతంలో అభివృద్ధి చేసిన సంగతి తెలిసిందే.

# గత పాలనలో తెలంగాణ వందేళ్ల వెనక్కి



- నియంత పాలనకు ప్రజలే చరమగీతం పాడారు
- కాంగ్రెస్ ప్రజా పాలనను ప్రజలే ఎన్నుకున్నారు
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అధ్యక్షతన సమావేశం
- హాజరైన ముఖ్య ప్రజా ప్రతినిధులు, నాయకులు
- ప్రజా పాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలి
- కార్యకర్తలకు పిలుపునిచ్చిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట, నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త): గత పాలకులు పాలనలో పదేళ్ల కాలం పరిపాలించారు. నియంత పాలనలో తెలంగాణ రాష్ట్రం వందేళ్ల విధ్వంసానికి గురైందని కాంగ్రెస్ పాలకులు ఆరోపించారు. ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియంతృత్వ పాలనకు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని నేడు ప్రజలంతా సంతోషంగా వుంటున్నారు. విసుగెత్తిన తెలంగాణ ప్రజలు ప్రజా పార్టీ కాంగ్రెస్ ని ఎన్నుకున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం డిసెంబర్ 7తో సంవత్సరం కావస్తున్న సందర్భంగా హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రజా పాలన విజయోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, పార్టీ ప్రతినిధులు, ఎమ్మెల్యేలు హాజరుకానున్నారని ఎమ్మెల్యే తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చీకటి మిత్రులని అందులో భాగంగానే బిజెపి, బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై ఏదో ఒక విధంగా అబద్దాలు ప్రచారం చేయడమే పనిగట్టుకున్నారని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ప్రజా సంక్షేమానికి పునరంకితం అవుతుందని ఎమ్మెల్యే చెప్పారు. రేపు జరగబోయే సభకు దాదాపు నియోజకవర్గం నుండి సుమారుగా 12 వేల మందిని తరలించడం జరుగుతుందని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవ సభకు ఉక్కు మహిళా, దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ పేరుతో ఇందిరా మహిళా శక్తి సభా ప్రాంగణంగా నామకరణం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ మాట ఇస్తే తప్పదని, బిఆర్ఎస్ పార్టీ వలె మాటల ప్రభుత్వం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. బిఆర్ఎస్,బిజెపి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై మహిళా మంత్రులను సైతం అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నారని, అధికారం కోల్పోయి మతిభ్రమించి మాట్లాడుతున్నారని, అలాంటి వాటిని ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, బడుగు బలహీన వర్గాలకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం సహాయం 5 లక్షల నుండి 10 లక్షలకు పెంపు, ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలకు, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ముందుకు సాగుతున్నారని స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనే లక్ష్యంగా మహిళా స్వయంగా సహాయక సంఘాలకు వడ్డీలేని వేలకోట్ల రూపాయల రుణాలను అందిస్తూ, వారి స్వయం సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్దతతో పని చేస్తున్నదని అన్నారు. ఇందిరమ్మ పేరు వినపడని గ్రామం లేదు, కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు పొందని గ్రామమే ఉండదని, ఇందిరమ్మ సంక్షేమ పాలనను కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ తెచ్చిందని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దులుగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన పరుగులు పెడుతుందని అన్నారు. ప్రజా శ్రేయస్సు, వికాసమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు రాహుల్ గాంధీ, సోనియా గాంధీల నిర్దేశకత్వంలో ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ సమర్థ కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి ప్రాంగణం పేరుతో ఇందిరా గాంధీ పుట్టిన రోజున కాంగ్రెస్ ప్రజా పాలన విజయోత్సవ సభ జరపడం జరుగుతుందన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇబ్బడి, ముబ్బడిగా చేసిన అప్పులను అధిగమిస్తూ, ఇప్పటికే ఐదు గ్యారంటీలు అమలు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ గడ్డపై నిర్వహించిన ఏ కార్యక్రమమైన విజయవంతం అవుతుందని, చూసి ఓర్వలేక బిజెపి, బిఆర్ఎస్ నాయకులు ఇష్టా రీతిన మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని ఇప్పటికే ప్రజల్లో నిరూపితం అయిందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ పార్టీ చేసే ఎంత మంచి పనినైనా తప్పుగా మాట్లాడడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. 10 సంవత్సరాల పాలనలో ప్రజలకు ఏం చేశారో సమాధానం చెప్పాల్సిన అవసరం వుందన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో ఉన్నారని, అండర్ డ్రైనేజి నిర్మాణం చేపడుతామని చెప్పిన కేసీఆర్ పదేళ్లలో ఇచ్చిన హామీని మర్చిపోయారని ఎద్దేవా చేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే సారథ్యంలో 12 వేల మందిని తరలించడం జరుగుతుందని ఈ సభతోనైనా బిఆర్ఎస్, బిజెపి నాయకులకు కనువిప్పు కలిగేలా సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు

19వ, తారీకు ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ముఖ్యమంత్రి సభ జరగనున్న ప్రజా పాలన విజయోత్సవ సభకు జనాన్ని తరలించేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు కోరారు. నియోజకవర్గం వ్యాప్తంగా భారీ స్థాయిలో కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న సందర్భంగా ఈ ప్రజా పాలన విజయోత్సవ సభను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. దూర ప్రాంతాలలో ఉన్న ప్రజలను వాహనాల్లో తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సభ ద్వారా ప్రజా ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్, జిల్లా నాయకులు పోశాల వెంకన్న, కౌన్సిలర్లు సమ్మెట సుదీర్, తుమ్మల రవిందర్, మంచాల రామకృష్ణ, రాష్ట్ర మైనారిటీ నాయకులు మహ్మద్ చోటు, నాయకులు పిన్నింటి అనిల్ రావు, గుజ్జ రవీందర్ రెడ్డి, పులి శ్రీనివాస్, ఐత సుధాకర్, మార్కెట్ డైరెక్టర్ బచ్చు గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మల్లమ్మ మృతి

**- పరామర్శించిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**



ఐనవోలు, నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం సమాచారం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాక్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

## ఈ సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం రద్దు

**: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**



వరంగల్ బ్యూరో,
నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త):
నేడు 18వ, తేదీన (సోమవారం) వరంగల్ కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**



వర్ధన్నపేట, నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య కోరారు. ఆదివారం వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు ప్రజా ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి, అధిక రాబడిని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, పిఏసిఎస్ సీఈఓ అలుగునూరి వెంకటయ్య, డైరెక్టర్ మహేందర్ రావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన జరిగిన తర్వాతే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

**- దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి**



వర్ధన్నపేట, నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్రంలో కుల గణన పూర్తయిన తర్వాతనే ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలని దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు కంజర్ల సమ్మయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో చేపట్టిన ఎస్సీ వర్గీకరణతో నాడు మాదిగలు లబ్దిపొందారని, ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ కాలేదని, అలాంటప్పుడు తొందరపడి ఎస్సీ వర్గీకరణ చేస్తే, ఎస్సీలు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పకడ్బందీగా చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రెడ్డి సంఘం సంక్షేమానికి కృషి చేస్తా

**- ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి - దాతల సహకారంతో మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు**



రాయపర్తి, నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన రెడ్డి సంఘం సభ్యులు ఆదివారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం అభివృద్ధిలో భాగంగా మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణ ఏర్పాటుకు సహకరించాలని సభ్యులు కోరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో త్వరలోనే రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు. రెడ్డి సంఘం సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, సంఘం అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డికి సంఘం సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు పరుపాటి రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు తుమ్మ భూపాల్ రెడ్డి, ల్యాతకుల రంగా రెడ్డి, సుధాకర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, బొమ్మనేని రాజీ రెడ్డి, చిట్టి రెడ్డి, ఐరెడ్డి వెంకట్ రెడ్డి, సంధి వంశిధర్ రెడ్డి, అమ్మి రెడ్డి, రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పరుపాటి జనార్ధన్ రెడ్డి, యాకుబ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించిన గుప్త సీతయ్య



ఖమ్మం, నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త): తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమాను పెంచిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని 59వ, డివిజన్ లో తెలుగుదేశం పార్టీ 2024 - 26 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం నాయకులు ఇంటింటికి తిరుగుతూ గుత్తా సీతయ్య, పార్లమెంటు అడహక్కు కమిటీ మెంబర్ సానబోయిన శ్రీనివాస్, నాగండ్ల మురళి, డివిజన్ పార్టీ నాయకులు తిగుళ్ల రమణ, మహిళా నాయకురాలు రంగశెట్టి మంగమ్మ, శౌలం లావణ్య సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కొనసాగించారు. గతంలో 2 లక్షల రూపాయల ప్రమాద బీమా ఉన్న సభ్యత్వాన్ని 2024-26 సంవత్సరానికి 5 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్న సందర్భాన్ని ప్రజలకు గుర్తు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అభిమానులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ సభ్యత్వ నమోదు కార్యాచరణను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి బహిరంగ సభను విజయవంతం చేయాలి



రాయపర్తి, నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త): రేపు వరంగల్ జిల్లాలో నిర్వహించే ఇందిరా మహిళ శక్తి బహిరంగ సభను విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామీల నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి కోరారు. ఆదివారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి బహిరంగ సభకి విచ్చేయుచున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, భూక్య సమ్మయ్య, చిర్ర మల్లయ్య, భగవాన్, కందికట్ల యాకయ్య, మాధవ రావు, ఓరుగంటి వెంకన్న, నర్సింహా రావు, యాకుబ్, గౌస్ ఖాన్, కందికట్ల కొమురయ్య, యూత్ నాయకులు బొమ్మెర కళ్యాణ్, పిరని ప్రవీణ్, కృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


# వైద్య శాఖలో నియామకాల జోరు

**11 నెలల్లో 7 వేలకు పైగా పోస్టుల భర్తీ**

**సివిల్ అసిస్టెంట్ సర్జన్ల జాబితా విడుదల**

**రేపు అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన**

**త్వరలో 640 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్**



హైదరాబాద్ నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త):

వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగ నియామకాలకు సంబంధించి మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు దూకుడుగా పని చేస్తోంది. ఒక దాని తర్వాత మరొకటి.. వరుసగా నోటిఫికేషన్లు జారీ చేస్తూ రాత పరీక్షలు నిర్వహిస్తూ నియామకాలు పూర్తి చేస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత గత 11 నెలల్లో ఏడు వేల పైచిలుకు పోస్టులను భర్తీ చేసింది. సెప్టెంబరులో మూడు వేర్వేరు నోటిఫికేషన్లు జారీ చేసి నియామక ప్రక్రియ నిర్వహిస్తున్న మెడికల్ బోర్డు త్వరలో మరిన్ని నోటిఫికేషన్ల జారీకి సిద్ధంగా ఉందని అంటే దూకుడును అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే 435 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్ (సీఏఎస)ల నియామక ప్రక్రియ తుది దశకు చేరింది. ప్రొవిజనల్ మెరిట్ జాబితా ఆదివారం విడుదలైంది. జాబితాలో చోటు దక్కించుకున్న వారి ధ్రువపత్రాల పరిశీలన వెంగళరావునగర్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయంలో మంగళవారం(19న) జరగనుంది. ధ్రువ పత్రాల పరిశీలన అనంతరం ఎంపికైన వైద్యులకు ముఖ్యమంత్రి చేతులమీదుగా నియామక పత్రాలు అందించేందుకు బోర్డు కసరత్తు చేస్తోంది.

### 640 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు త్వరలో నోటిఫికేషన్

సీఏఎస్ వైద్యుల నియామక ప్రక్రియ పూర్తి కాగానే వైద్య విద్య సంచాలకుల పరి?ధిలోని 640కి పైగా అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మెడికల్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఈ పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీతో కొత్తగా ఏర్పాటైన వైద్య కళాశాలల్లో అధ్యాపకుల కొరత కొంతమేరకు తగ్గనుంది. ఈ నోటిఫికేషన్ తర్వాత తెలంగాణ వైద్యవిధాన పరిషత్ పరిధిలో స్పెషలిస్టు వైద్యుల నియామకం ఉండనుంది. వైద్య విధాన పరిషత్ పరిధిలో ప్రస్తుతం 1600 పైచిలుకు స్పెషలిస్టు వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయితే, ఈ ఖాళీ పోస్టుల్లో ఇప్పటికే 800 మంది స్పెషాలిటీ వైద్యులు ప్రస్తుతం కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వీళ్లలో కొందరిని రెగ్యులరైజ్ చెయ్యాల్సి ఉంది. రెగ్యులరైజేషన్ ముగిసిన తర్వాత మిగిలిన, ఖాళీగా ఉన్న పోస్టులకు కలిపి ఒకే నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉంది.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పట్టించుకోవడం లేదు

**- ప్రజా పోరాటాలతోటే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయి - జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య**






చెన్నారావుపేట, నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త): చెన్నారావుపేట, నెక్కొండ, పర్వతగిరి మండలాల పరిధిలో భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) మహాసభను ఆదివారం కామ్రేడ్ మొగులోజు శారద, పరికి మధుకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య హాజరై మాట్లాడారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి బడా కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తూ, ప్రభుత్వ ఆస్తులను అమ్మడం కోసం ప్రయత్నం చేస్తుందని అన్నారు. దేశంలో విద్య, వైద్యం, ఉపాధిపైన దృష్టి పెట్టకుండా, ప్రజలపై భారాలు మోపేవిధంగా, నిత్యవసర ధరలు విపరీతంగా పెంచుతుందని పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ రేట్లు విపరీతంగా పెంచుతూ, ఎన్నికలు వచ్చిన సందర్భంలో నామమాత్రంగా తగ్గించడం లాంటి ప్రయత్నాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ పరిపాలన సాగిస్తుందని భావించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా, రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో విఫలమైందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పోరాటాలతోటే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని, ప్రజా పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపల్లి బాబు, భూక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి, మండల కార్యదర్శి నమిండ్ల స్వామి, బిల్లా భూపాల్ రెడ్డి, ఏనుగుతల నరేష్, మం. ఐలయ్య, బొడ్డు రవి, మాదాసి యాకూబ్, కుక్కల సదయ్య, జన్ను రమేష్, కంకర నర్సమ్మ, మొగిలి జనార్ధన్ రెడ్డి, పెరుమాళ్ళ అమరేందర్ రెడ్డి, కుక్కల సతీష్, పోగుల అశోక్, చింత కింది వెంకన్న, లింగాల మల్లయ్య, ఉండ్రాతి రాజు, చినురి యాకయ్య, కంకల అశోక్, కడిదల కట్టయ్య, మేకల రాజు, నమిండ్ల రవీందర్, కోరే చంద్రకళ, ఏ. మంజుల, కుక్కల రాజు, బోయిని రాజు, వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి



వరంగల్ బ్యూరో, నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ నగరంలో జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు. వరంగల్ నగరంలోని వాగ్దేవి కళాశాల, తాళ్ల పద్మావతి కళాశాల, సిల్వర్ క్రౌన్ ఉన్నత పాఠశాలలలో నిర్వహిస్తున్న గ్రూప్ 3 పరీక్ష కేంద్రాలను కలెక్టర్ పరిశీలించడం జరిగింది. పరీక్ష నిర్వహణ గదులను, వైద్య ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్ష సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్ష కేంద్రాలకు అనుమతించాలన్నారు. ఆదేవిధంగా టీటీడీ కళ్యాణ మంటపం పక్కన గల అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను పరిశీలించి పరీక్ష కేంద్రాలకు తరలించే ప్రక్రియను సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరంగల్ జిల్లావ్యాప్తంగా ఆదివారం జరిగిన గ్రూప్ 3 పరీక్ష మొదటి పేపర్ కు ఉదయం 10,913 అభ్యర్థులకు గాను 5,513 మంది హాజరైనారని తెలిపారు. మధ్యాహ్నం గ్రూప్ 3 రెండవ పరీక్షకు 10,913 మంది అభ్యర్థులకు గాను 5489 మంది అభ్యర్థులు మాత్రమే హాజరైనారని తెలిపారు. వారి వెంట ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్ బత్తిని చంద్రమోహన్, రీజినల్ కోఆర్డినేటర్, సహాయ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, జిల్లా బయోమెట్రిక్ ఆఫీసర్ డాక్టర్ శ్యామ్ తదితరులు ఉన్నారు.

# నేడు ఇందిరా మహిళా శక్తిమేళ ప్రారంభం

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**


**- వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు, కంప్యూటర్ ఎంబ్రాయిడరి, చేనేత వస్త్రాలు, ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు**

**- స్వశక్తి మహిళలకు అండగా నిలవాలి**




వరంగల్ బ్యూరో, నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త): నేడు ఉదయం 11 గంటలకు హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఇందిరా మహిళా శక్తి మేళాను జిల్లా మంత్రి ప్రారంభించనున్నారని, ఈ మేళాను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఈ మేళా లో వరంగల్, హన్మకొండలతో పాటు పలు ప్రాంతాల చేనేత వస్త్రాలు, వివిధ సౌందర్య ఉత్పత్తులు ప్రదర్శిస్తారని, ఇందులో చేనేత వస్త్రాలతో పాటు వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు, పసుపు మసాలా ఉత్పత్తులు, మహిళల వస్త్రాలపై కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్, కొబ్బరి, పల్లీలు, నువ్వులు, సన్ ఫ్లవర్ స్వచ్ఛమైన నూనె వివాహమైనా, గృహప్రవేశమైనా, అవసరమయ్యే ఐరేని, బోనాల కుండలు ఈ మేళాలో విక్రయించనున్నారని అన్నారు. మహిళా స్వశక్తి సంఘాల సభ్యులచే తయారయ్యే విభిన్న ఉత్పత్తుల గురించి తెలుసుకునే ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. సోమవారం ఉదయం 11 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఈ మేళా కొనసాగుతుందని తెలిపారు. వరంగల్, హన్మకొండ జిల్లాలలోని ప్రజలందరూ ఈ మేళాను సందర్శించి, నాణ్యమైన ఉత్పత్తులను పెద్ద ఎత్తున కొనుగోలు చేసి, తద్వారా చేనేత పరిశ్రమ, వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులను ఆదరించాలని కలెక్టర్ కోరారు.

# కేటీఆర్‌కు జైలు భయం పట్టుకుంది: కడియం



స్టేషన్‌ఘన్‌పూర్, నవంబర్ 17,(జర్నలిస్ట్ వార్త): అవినీతి, అక్రమాల విషయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జైలుకు వెళ్తామనే భయం పట్టుకుందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు.ఆదివారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఆయన మాట్లాడుతూ... జైలుకు వెళ్లడం తప్పదని భావించి 'అరెస్టు చేయండి, జైలుకు పంపండి' అని కేటీఆర్ ప్రజల నుంచి సానుభూతి పొందే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నిరంకుశపాలన కొనసాగించి రాష్ట్ర వనరులను కల్వకుంట్ల కుటుంబం దోచుకుందని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబ చేసిన అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని పేర్కొన్నారు. రైతులను ఏనాడు పట్టించుకోని బీజేపీ రైతు రుణమాఫీపైన విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

RNI NO:Title-Code:-TELTEL02102
అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక

# పెళ్లి పీటలు ఎక్కబోతున్న కీర్తి సురేశ్?



దక్షిణాది అగ్ర కథానాయికల్లో ఒకరైన కీర్తి సురేశ్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు అటు తమిళ మీడియాతో పాటు ఇటు తెలుగులో చక్కర్లు కొడుతున్నాయి. గీతాంజలి సినిమాతో మలయాళంలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది ఈ భామ. ఈ చిత్రం అనంతరం ప్రభు కొడుకు విక్రమ్ ప్రభు నటించిన ఇది ఎన్న మాయం అనే సినిమాతో తమిళ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. అదే ఇయర్‌లో నేను శైలజా అంటూ తెలుగులో వచ్చి సూపర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత రజిని మురుగన్, భైరవ, మహానటి చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకుంది ఈ భామ. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుణ్ ధావన్‌తో బేబి జాన్ అనే సినిమాలో నటిస్తుంది.
ఇదిలావుంటే కీర్తి సురేశ్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. డిసెంబర్‌లో కీర్తి సురేశ్ పెళ్లి చేసుకోబోతుందని.. అదికూడా ప్రేమ పెళ్లి కాకుండా పెద్దలు కుదిర్చిన పెళ్లి అని తెలుస్తుంది. పెళ్లి కొడుకు కూడా సురేష్ ఫ్యామిలీకి చాలా దగ్గరి బంధువని.. అందుకే కీర్తి ఒకే చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఏడాది డిసెంబర్ రెండోవారంలో గోవాలో కీర్తి సురేశ్ పెళ్లి జరగబోతున్నట్లు టాక్. కాగా దీనిపై కీర్తి సురేష్ క్లారిటీ ఇవ్వవలసి ఉంది.




## 'దర్శి' జాతకానికి ముహర్తం ఫిక్స్

'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' వంటి విజయవంతమైన సినిమాల తర్వాత మోహనకృష్ణ ఇంద్రగంటి శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో రూపొందుతున్న చిత్రం 'సారంగపాణి జాతకం' ఈ సినిమాలో యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ ప్రియదర్శి మెయిన్ లీడ్‌లో నటించగా రూప కొడువాయూర్ ఫీమేల్ లీడ్‌గా నటించింది. ఈ సినిమా క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 20న రిలీజ్ కానుండగా మూవీ టీమ్ సూపర్ అప్డేట్‌ని షేర్ చేసింది. ఏంటంటే.. మంచి స్క్రిప్ట్‌లతో, సెన్సిబుల్ నటనతో ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన పేరు తెచ్చుకున్న నటుడు ప్రియదర్శి పులికొండ. ప్రస్తుతం ఆయన క్లాస్ డైరెక్టర్ మోహనకృష్ణ ఇంద్రగంటితో జతకట్టి నటించిన సినిమా 'సారంగపాణి జాతకం' రిలీజ్‌కి సిద్ధంగా ఉంది. ఈ సినిమా కోసం ఆడియెన్స్ ఎంతో ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మూవీ టీమ్ టీజర్ తో సర్ప్రైజ్ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ సినిమా టీజర్ ముహూర్తాన్ని నవంబర్ 21 ఉదయం 11 గంటల 12 నిమిషాలకు లాక్ చేసేశారు. ఈ సినిమాకి టాలెంటెడ్ అండ్ న్యూ మెలోడీ బ్రహ్మ 'వివేక్ సాగర్ మ్యూజిక్' హైలెట్ గా నిలవనుంది. టెక్నీషియన్స్ నుండి యాక్టర్స్ వరకు అందరిపై సినీ ప్రేమికులలో మంచి క్రేజ్ ఉండటంతో ఇదొక ఫీల్ గుడ్ ఫ్యామిలీ సినిమాగా మారనుందని విశ్లేషణ. ఈ సినిమా నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ "మనిషి భవిష్యత్తు అతని చేతి రేఖల్లో ఉంటుందా? లేదా అతను చేసే చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు జవాబు ఇచ్చే ఓ పరిపూర్ణ హాస్యరస చిత్రమిది. నాకు ఎప్పటి నుంచో పూర్తి స్థాయి వినోదాత్మక సినిమా తీయాలని ఉండేది. మా సంస్థలో జంధ్యాల గారి డైరెక్షన్ లో ఓ సినిమా చేయాలని అనుకున్నాను.




## ఎవడ్రా వాడు.. డబ్బంటే లెక్కలేదు..

### అల్లు అర్జున్ పుష్ప 2 ది రూల్ ట్రైలర్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ కాంపౌండ్ నుంచి వస్తోన్న ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ ట్రైలర్ రానే వచ్చింది. పాట్నాలోని గాంధీ మైదాన్ పుష్ప ది రూల్ ట్రైలర్ లాంచ్ చేశారు. ఎవడ్రా వాడు.. డబ్బంటే లెక్కలేదు.. పవర్ అంటే భయం లేదు.. అంటూ జగపతి బాబు వాయిస్ ఓవర్‌తో మొదలైంది ట్రైలర్. పుష్ప.. పేరు చిన్నది.. కానీ సౌండ్ మాత్రం చాలా పెద్దది.. పుష్ప అంటే పేరు కారు.. బ్రాండ్.. అంటూ సాగుతున్న సంభాషణలు సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి. పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా.. ఇంటర్నేషనల్.. పార్టీ ఉంది పుష్ప అంటూ ఫస్ట్ పార్టును మించిపోయే డైలాగ్స్‌తో సాగుతున్న ట్రైలర్ బాక్సాఫీస్ వద్ద పుష్పరాజ్ రికార్డుల మోత మోగించడం ఖాయమని చెప్పకనే చెబుతోంది. పుష్ప 2 ది రూల్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## ఫినిషింగ్ టచ్.. రాంచరణ్ గేమ్ ఛేంజర్ ఫైనల్ షెడ్యూల్ ఇదే..!



గ్లోబల్ స్టార్ రాంచరణ్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ గేమ్‌ఛేంజర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఈ మూవీ 2025 జనవరి 10న తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్‌లో భాగంగా విడుదల చేసిన టీజర్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. తాజాగా ఫైనల్ షూట్ అప్‌డేట్ బయటకు వచ్చింది. గేమ్ ఛేంజర్ షూటింగ్ ఫైనల్ స్టేజ్‌కు చేరుకుంది. లేటెస్ట్ సమాచారం ప్రకారం గేమ్ ఛేంజర్ చివరి షెడ్యూల్ హైదరాబాద్‌లో రేపు షురూ కానుంది. సపోర్టింగ్ రోల్స్‌లో నటిస్తోన్న యాక్టర్లు ఈ షెడ్యూల్‌లో పాల్గొననున్నారట. ఈ షెడ్యూల్‌తో త్వరలోనే షూటింగ్ మొత్తం పూర్తి కానుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఇప్పటికే కొనసాగుతున్నాయని ఇన్‌సైడ్ టాక్. గేమ్ ఛేంజర్‌లో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రల్లో నటిషిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నాడు. ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## కేజీఎఫ్ బ్యానర్ నుంచి మరో క్రేజీ ప్రాజెక్ట్

### 'మహావతార్ : నరసింహ' ఫస్ట్ లుక్ రిలీజ్

కన్నడ ఇండస్ట్రీ టాప్ బ్యానర్ హొంబాలే ఫిలింస్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసింది. ఇప్పటికే కేజీఎఫ్, కేజీఎఫ్ 2, కాంతార, సలార్ వంటి ప్యాన్ ఇండియా బ్లాక్ బస్టర్లు తీసిన ఈ నిర్మాణ సంస్థ రీసెంట్‌గా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో మూడు ప్రాజెక్ట్‌లను ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఇందులో ఒకటి సలార్ 2 ప్రాజెక్ట్ కాగా.. ఇంకా రెండు ప్రాజెక్ట్‌లను త్వరలో వెల్లడించనుంది. అయితే ఈ బ్యానర్ తాజాగా మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతుంది. కాంతారతో సూపర్ హిట్ అందుకున్న హొంబాలే మరో మైథాలజీ మూవీని తెరకెక్కిస్తుంది. ఇందులో భాగంగానే అశ్విన్ కుమార్ దర్శకత్వంలో 'మహావతార్ : నరసింహ' అనే చిత్రాన్ని తాజాగా ప్రకటించింది. ఇందుకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయగా.. ఉగ్ర నరసింహుని అవతారం గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. ఈ మూవీలో నటించే నటీనటులకు సంబంధించి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు హొంబాలే ప్రకటించింది. శిల్పా ధావన్, కుశాల్ దేశారు, చైతన్య దేశారు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. కన్నడతో పాటు, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో ఈ మూవీ విడుదల కానుంది. సామ్ సీఎస్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు.

